Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 125 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 21 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## మేథో ఉగ్రవాదులు అత్యంత ప్రమాదకరం : ఢిల్లీ పోలీసులు



**ఇంటర్నెట్ డెస్క్:** క్షేత్రస్థాయిలో పనిచేసే ఉగ్రవాదుల కంటే వారిని నడిపిస్తున్న మేథో ఉగ్రవాదులు అత్యంత ప్రమాదకరమని ఢిల్లీ పోలీసులు ఉద్ఘాటించారు. దేశ రాజధాని ఢిల్లీలో 2020 ఫిబ్రవరిలో జరిగిన అల్లర్లు, నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు ఘటన ఇందుకు నిదర్శమని.. పోలీసుల తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు సుప్రీంకోర్టుకు తెలిపారు. ఢిల్లీ అల్లర్లు 2020కి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఉమర్ ఖలీద్, షార్జిల్ ఇమామ్ సహా పలువురి బెయిల్ పిటిషన్లను ఢిల్లీ పోలీసులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఎస్వీ రాజు మాట్లాడుతూ.. వైద్యులు, ఇంజినీర్లు దేశ వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడటం కొత్త ట్రెండ్‌గా మారిందన్నారు. 2020లో ఢిల్లీలో జరిగిన అల్లర్లకు ముందు పౌరసత్వ సవరణ చట్టంకు వ్యతి రేకంగా.. ఇమామ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వీడియోలను చూపించారని తెలిపారు. ఈ విచారణ సందర్భంగా ఢిల్లీ పోలీసుల తరపున 5 అంశాలను లేవనెత్తారు ఏఎస్జీ.

## రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఫోకస్

**అమరావతి, (రాజధాని వార్తలు):** తమకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్‌లలో వేసిన సరిహద్దు రాళ్ళు వివిధ కారణాలతో తొలగిపోయినట్లు మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చిన రైతులు మంత్రి నారాయణ ఆదేశాలతో వచ్చే నెల 15వ తేదీ నుంచి హద్దు రాళ్లు లేని ప్లాట్లకు పెగ్ మార్క్ వేసి హద్దు రాళ్లు వేయాలని నిర్ణయించిన సీఆర్డీయే. మూడు నెలల్లోగా రైతుల ప్లాట్‌లలో సరిహద్దు రాళ్ళు వేయడం పూర్తి చేయాలని నిర్ణయం.



## విశాఖ ఉక్కుపై వైసీపీ ఫేక్ ప్రచారం : కార్మిక శాఖమంత్రి ఎద్దేవా

**అమరావతి, (రాజధాని వార్తలు):** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు కూడా బాధ్యతగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడాన్ని వైసీపీ వక్రీకరించి ఫేక్ ప్రచారం చేస్తోందని రాష్ట్ర కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. "గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టుగా" విశాఖ పరిరక్షణకు ఎవరేం చేశారని ముఖ్యమంత్రి చెప్పడాన్ని జీర్ణించుకోలేక వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తూకార్మికులను రెచ్చగొడుతుందని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. వైసీపి అయిదేళ్ళ పాలనలో విశాఖ ఉక్కుని తుక్కు కింద పోస్కోకి అమ్మేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన సంగతి మరచి కూటమి ప్రభుత్వంపై అవాకులుచవాకులుమాట్లాడడం సిగ్గు అనిపించడం లేదాని మంత్రి సుభాష్ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని కేంద్రంతో ప్రకటన చేయించడమే కాక ప్లాంట్ పరిరక్షణకు 12 వేల కోట్ల ప్యాకేజీ సాధించిన విషయం గుర్తు చేసుకోవాలని ఆయన వైసీపీకి సూచించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మరో 2600 కోట్లు ఇచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ప్రజాధనం వృధా కాకుండా కార్మికులందరూ బాధ్యతగా పని చేయాలని సీఎం చంద్రబాబు చెప్తే దానిని వక్రీకరించి జగన్ అండ్ కో ఫేక్ ప్రచారం చేయడాన్ని సుభాష్ తీవ్రంగా ఆక్షేపించారు. వైసీపీ పాలనలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం 20 శాతం కాగా నేటి కూటమి ప్రభుత్వంలో అది 79 శాతానికి పెరిగిందని కార్మిక శాఖ మంత్రి వెల్లడించారు. అప్పట్లో ఒకటి బ్లాస్ట్ ఫర్నేస్ పని చేయగా ఇప్పుడు మూడు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చి లాభాల బాట పట్టించి ఉద్యోగులు కార్మికులకు అండగా నిలిచిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుం దన్నారు. రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయ అజ్ఞానులు,మంద బుద్ధిగలవారే చంద్రబాబు వ్యాఖ్యాలను వక్రీకరిస్తున్నారంటూ ఆయన వైసీపీపై మండిపడ్డారు. ప్రతి ఒక్కరు కష్టపడితేనే సంస్థ లకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబుచెప్పడంతప్పుఎలా అవుతుందో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ డిమాండ్ చేశారు.

## మెట్రో పాలసీ 2017 అమలుపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ రాజకీయ వివాదం సృష్టించడం దురదృష్టకరం

**(రాజధాని వార్తలు):** తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మెట్రో పాలసీ 2017 అమలుపై రాజకీయ వివాదం సృష్టించడం దురదృష్టకరం. ఈ పాలసీ ఉద్దేశం ఖరీదైన మెట్రో వంటి పెద్ద ప్రాజెక్టులు ప్రజలకు గరిష్ట ప్రయోజనం ఇవ్వాలని చూడటం. 2024 అక్టోబర్ 3న కేంద్ర ప్రభుత్వం చెన్నై మెట్రో దశ-2 ప్రాజెక్టుకు రూ. 63,246 కోట్లు వెచ్చించి, 119 కి.మీ మార్గానికి చరిత్రలోనే అతిపెద్ద ఆమోదం ఇచ్చింది. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ పట్టించుకోలేదు. కోయం బత్తూరు మరియు మదురై మెట్రో ప్రతిపాదనల్లో కనిపిస్తున్న ప్రధాన సమస్యలు ఇవి: కోయంబత్తూరులో మార్గదూరం తక్కువగా ఉండగా, చెన్నై కంటే ఎక్కువ ప్రయాణికుల అంచనాలు చూపించడం తార్కికంగా సరిపోవడం లేదు. సగటు ప్రయాణ దూరాలు, రోడ్డు రవాణా-మెట్రో వేగాల తేడా వంటి అంశాలు ప్రజలు రోడ్ల నుండి మెట్రోకి ఎక్కువగా మారుతారని సూచించవు. 3. కోయంబత్తూరు డిపిఆర్ ప్రకారం, 7 స్టేషన్ల వద్ద తగినంత రైట్‌ఒఫ్ వే లేకపోవడం పెద్ద లోపం. 4. మదురై సమగ్ర మొబిలిటీ ప్రణాళిక (5.2.5) ప్రకారం, ప్రస్తుత రిడర్‌షిప్ పరిస్థితే చూస్తే బిఆర్‌టిఎస్ (బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) అమలు చేయడం సముచితం. 5. కోయంబత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ (257 చ.కి.మీ) జనాభా 2011లో 15.85 లక్షలు కాగా, లోకల్ ప్లానింగ్ ఏరియా (1287 చ.కి.మీ) జనాభా 7.7 లక్షలు. కానీ రిడర్‌షిప్ అంచనాలు పెద్ద ఎల్‌పిఏ ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని ఇవ్వడం తగిన స్పష్టీకరణను అవసరం చేస్తోంది. అలాగే.. దేశంలోని వివిధ నగరాలకు 10,000 ఎయిర్ కండీషన్డ్ ఈ-బస్సులను అందిం చేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "పీఎం ఈ-బస్ సేవ" పథకాన్ని తమిళనాడు ప్రభుత్వం ఉపయోగించుకోలేదు. ఈ పథకం కింద బస్సుల కొనుగోలుకు మాత్రమే కాకుండా, డిపో మౌలిక వసతుల ఏర్పాటుకు, బిహైండ్ ది మీటర్ సౌకర్యాల కోసం కూడా కేంద్ర ఆర్థిక సహాయం ఇవ్వబడుతుంది. కేంద్రం పలుమార్లు ప్రోత్సహించినప్పటికీ, ఇప్పటికీ తమిళనాడు ప్రభుత్వం ఈ పథకంలో పాల్గొనలేదు.

## కుప్పం ప్రజలకు అండగా ఉంటాం : నారా భువనేశ్వరి



**చిత్తూరు, (రాజధాని వార్తలు):** కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జల హారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వ జన్మసుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు.

# మంత్రి నాదెండ్ల చొరవతో రైతు సమస్య పరిష్కారం

### - ధాన్యం కొనుగోలు సమస్యతో రైతు ఇక్కట్లు - సమాచారం అందిన వెంటనే మంత్రి ఎంట్రీ

### - కదిలిన యంత్రాంగం...ఒక్క రోజులో సమస్య పరిష్కారం - ఆశ్చర్యం, ఆనందంలో రైతాంగం

**కృష్ణాజిల్లా భట్లపెనుమర్రు గ్రామం/ మొవ్వలి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మంత్రిగా తీసుకున్న చొరవకు యావత్ గ్రామం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలైందంటే అతిశయోక్తి కాదు. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకునే ప్రక్రియలో అధికారుల సహాయ సహకారాలు లభించక నిన్న తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. కోతకోసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలి? అనే ఆలోచనలతో అటూ, ఇటూ తిరుగారు. ఈ క్రమంలో తన కష్టాన్ని ఒక వ్యక్తికి చెప్పుకున్నారు. సదరు వ్యక్తి రైతు కష్టాన్ని మంత్రి టీమ్ సభ్యులకు చేరవేశారు. ఈ విషయం ఈరోజు ఉదయం మంత్రి దృష్టికి వాట్సాప్ ద్వారా వెళ్లింది. ఈరోజు ఉదయం 10:15 నిమిషాలకు సదరు రైతుకు నేరుగా మంత్రి నుండి ఫోన్...దెబ్బకు రైతు ఖంగుతిన్నాడు. నాకు మంత్రిగారు ఫోన్ చేయడం ఏంటి? అని ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇంతకీ అసలు ఏం జరిగింది అంటే.....జాతీయ పతాక రూపశిల్పి శ్రీ పింగళి వెంకయ్య జన్మించిన గ్రామం భట్లపెనుమర్రు గ్రామం. ఈ గ్రామానికి చెందిన చలసాని చంటిబాబు అనే చిన్న రైతు 14ఎకరాల్లో వరి పండించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటను మెషీన్లతో కోయించడం ప్రారంభించారు. నిన్న సుమారు 7 ఎకరాల పంట కోయించి, ధాన్యాన్ని ఇంటికి తరలించుకున్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి చేరవేస్తానని, దానిని కొనుగోలు చేయాలని అడగ్గా... గ్రామ వ్యవసాయ సహాయక ఉద్యోగి ప్రస్తుతానికి గోనె సంచులు లేవని జవాబిచ్చారు. లారీలు కూడా రావడం లేదని సమయం పడుతుందని సూచించారు. రైతుకు ఏం చేయాలో దిక్కుతోచలేదు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో తన సమస్యను పంచుకుని బాధ పడ్డారు. ఈ విషయం ఏదో ఒక విధంగా మంత్రి టీమ్ దృష్టికి చేరింది. మంత్రికి ఈ రైతు సమస్య ఈ రోజు ఉదయం వాట్సాప్ ద్వారా చేరింది. రైతు వివరాలన్నీ మంత్రి పరిశీలించి... సదరు రైతు చలసాని చంటిబాబుకి మంత్రి స్వయంగా ఫోన్ చేశారు. మీ సమస్య ఏంటి అండి? అని అడిగారు. రైతు తన గోడు మొత్తం వెళ్లబుచ్చారు. మీరు అధైర్యపడొద్దు..మీకు నేను ఉన్నానని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిగారు మాట్లాడిన అరగంటలో జిల్లా యంత్రాంగం మొత్తం సదరు రైతు చలసాని చంటిబాబుకి వరుసగా ఫోన్లు చేసి సార్ మీ దగ్గరకు వస్తున్నాం... మీ ధాన్యం మొత్తం మేము కొంటాం అని చెప్పడం ప్రారంభించారు. మండల తహసీల్దార్ ఆగమేఘాల మీద గ్రామానికి చేరుకుని రైతు పంట, కావాల్సిన గోనె సంచుల వివరాలు మొత్తం తెలుసుకుని ఈరోజే ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టారు. మంత్రికి తన కష్టాన్ని చెప్పుకున్నానని....అధికారులే తన దగ్గరకు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని సాటి రైతులకు సదరు రైతు చంటిబాబు చెప్పడం....అధికారులు తన వద్దకు వచ్చి ఇస్తున్న మర్యాదను చూసి గ్రామంలోని రైతాంగం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలయ్యారు. ఇదంత్రా బాబు.....



గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు ఇలా వణికిపోతున్నారంటూ ఒకరికొకరు చర్చించుకోవడం మొదలైంది. ఒక సామాన్య రైతు తన కష్టాన్ని మంత్రిగారికి చెబితే...సమస్య ఇలా గంటల వ్యవధిలో పరిష్కారం అయిపోతుందనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మంత్రి చొరవను అభినందిస్తున్నారు. తమకు ఏ కష్టం వచ్చినా మంత్రిగారు ఉన్నారనే ధైర్యంతో పంటలను ధైర్యంగా కోపిస్తున్నారు. తన కష్టం ఇట్టే పరిష్కారం అవ్వడంతో రైతు చలసాని చంటిబాబు ఆశ్చర్యంలో, ఆనందంలో తలమునకలవుతున్నారు.

**మంత్రికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను....**
**- చలసాని చంటిబాబు, రైతు**

మంత్రి నాదెండ్ల మనోహర్ నాకు ఫోన్ చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నేను మంత్రిని మాట్లాడుతున్నాను అనగానే నా ఆనందానికి అవధులు లేవు. నా కష్టం మొత్తం మంత్రిగారికి చెప్పిన తర్వాత...మంత్రి ఇచ్చిన ధైర్యాన్ని మాటల్లో చెప్పలేను. ఏ కష్టం ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పండి...మీకు నేనున్నానంటూ ఒక మంత్రి నాలాంటి చిన్న రైతుకు భరోసా ఇవ్వడం గతంలో మా గ్రామంలో జరగలేదు.
జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు మొత్తం నా దగ్గరకు వచ్చి నా ధాన్యం మొత్తం కొంటామని నాకు అండగా నిలిచారు. నిన్నటి వరకు నా ధాన్యం ఎలా అమ్ముకోవాలి అనే బాధతో, దిగులుతో ఉన్నాను. 24గంటలు తిరిగేలోపు నా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందంటే నమ్మలేకపోతున్నాను. నా సమస్యపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఏమిచ్చినా రుణం తీరదు. మా కుటుంబం తరపున, మా గ్రామం తరపున మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు.

# జనరిక్ మందులను నియంత్రించాలి

**- అసలు కంపెనీ మందులు విక్రయించాలి - జనరిక్ మందుల వల్ల రోగులకు భారీ నష్టం**
**- సంబంధిత అధికారులు తక్షణమే నిరోధించాలి - డిమాండ్ చేసిన అల్లాడి పాల్ రాజ్**



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో నిర్వహించిన మాల మహానాడు అత్యవసర సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో కంపెనీ మందులు మరుగున పడిపోతున్నాయని దానిని విక్రయించుటకు మందుల షాపుల యాజమాన్యం ముందుకు రావట్లేదని దానివల్ల రోగులకు నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన చెందారు జనరిక్ మందులు అంటేనే సుద్దమందులని దానివలన పేషెంట్ రోగం తగ్గకపోగా ఇంకా అధికమవుతుందని ప్రాణాపాయ స్థితి లోకి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుందని కొంతమంది చనిపోయిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆయన తెలిపారు జనరిక్ మందులు వేలకు వేలు ఎమ్మార్పీ ఉంటుందని అమ్మే వారికి చాలా తక్కువ ధరకు రావడం వలన కోట్ల రూపాయలకు మందుల షాపుల యాజమాన్యం ఎగబాగుతా ఉన్నారని దానివలన మెడికల్ షాపుల యాజమాన్యం కోట్ల రూపాయలు పోగేసుకుంటున్నారు అని ఆయన పేర్కొన్నారు పేషంటు రోగానికి జనరిక్ మందులు సహకరించట్లేదని దానివల్ల అనేక అనర్ధాలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డాడు డబ్బుల ఆశతో జంద్రిక్ మందులనే విక్రయిస్తున్నారని పేషెంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ మందులను నియంత్రించి అసలైన కంపెనీ మందులను అమ్మే విధంగా విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు కొనసాగుతాయని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కిడ్నీ రాకెట్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి






**ఆనందపురం, (రాజధాని వార్తలు):** ఆనందపురం, వెల్లంకి మధుర బొడ్డపాలెం గ్రామ కాపురస్తులు సాడి యమున అనే మహిళ ఇటీవల కిడ్నీ రాకెట్ ముఠా వల్ల మృతి చెందగా వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున తగిన న్యాయం చేయాలని నియోజకవర్గం వైకాపా ఇంచార్జి చిన్న శ్రీను జిల్లా కలెక్టర్ హరేంద్రియ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. మృతి చెందిన యమునకు 9 సంవత్సరాల వయసు గల ఒక కుమారుడు ఉన్నాడని, భర్త ఇదివరకే మృతి చెందడంతో కుమారుడు అనాధ గా మిగిలిపోయాడని, అతనికి తగిన న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ఆనందపురం మండల అధ్యక్షులు బంక సత్యం, ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకట్రావు, మాజీ సర్పంచ్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పాత ఫారెస్ట్ బంగ్లాను కమ్యూనిటీ హాల్‌గా మార్చండి

**- (ఐటిడిఏ) పిఓకి వినతి పత్రం అందించిన ఆదివాసి జెఏసి**



**చర్ల, (రాజధాని వార్తలు):** చర్ల మండలం చింతగుప్ప గ్రామానికి విచ్చేసిన (ఐటీడీఏ) పీవో బి.రాహుల్ ఐఎఎస్,స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ వెంకటరావు, కెఆర్ కొత్తగూడెం పంచాయతీ నందు శిధిలావస్థకు గురైన ఫారెస్ట్ బంగ్లాను కూల్చి ఆదివాసి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, చర్ల జేఏసీ సెక్రెటరీ కంగాల.అభి మాట్లాడుతూ లోపల ఆదివాసి గ్రామాల నుంచి పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యావసరాలకు గిరిజనులు వస్తా ఉంటారు, సాయంత్రం అయితే ఇంటికి వెళ్ళలేని పరిస్థితి ఈ కమ్యూనిటీ హాల్ గిరిజనులకు షెల్టర్ తీసుకోవడానికి మరియు గ్రంథాలయంగా ఏర్పాటునకు కృషి చేయాలని, పంచాయతీ సెక్రటరీ పై చర్య తీసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర చైర్మన్, ఇరప రాజు దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యదర్శి కాక నరసింహారావు, నూప రమేష్, తుర్రం రవి, రాజు మడకం చందు, కాక జంపన్న, కాకా సర్వేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఎం, జె జె ఎం పనులలో ప్రగతి సాధించాలి

**- త్రాగునీటి సరఫరాలో అప్రమత్తం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో త్రాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సురక్షిత నీటిని సరఫరా చేయాలని, తద్వారా నీటి ద్వారా సంక్రామించే వ్యాధులు అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్, జల్ జీవన్ మిషన్ క్రింద చేపట్టిన పనులను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఫీజిబిలిటీ లేని పనులను రద్దు చేయాలని, వాస్తవిక ప్రయోజనం ఉన్న పనులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాల అమలులో ఆలస్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా పురోగతిని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి నాణ్యత, మరుగు దొడ్ల నిర్మాణం, పాఠశాలలు, అంగనవాడీల పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లా ఓడిఎఫ్ స్థితిని బలోపేతం చేయడానికి ప్రతి వారం సమీక్ష నిర్వహించి మిగిలిన గ్రామాలను మోడల్ ఓడిఎఫ్ గ్రామాలుగా రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ర్యాంకుల్లో మంచి స్థానాలను సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగం, శుభ్రతపై అవగాహన కార్యక్రమాలు, శుభ్రత డ్రైవ్‌లు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఈ కవిత, జిల్లా పరిషత్ సీ.ఈ.వో సత్యనారాయణ, డ్వామా పీడీ ఎస్.శారద, ఐసీడీఎస్ పీడీటీ విమలరాణి, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ లక్ష్మణరావు, డీ.ఈ.వో మాణిక్యం నాయుడు, డీ.ఎఫ్.ఓ కొండలరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కార్యదర్శులు ఫుల్...సర్పంచులు అక్కడక్కడ



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఎల్.ఎస్.డి.జి.ఎస్ థీమ్ - 5 కి సంబంధించి పచ్చదనం-పరిశుభ్రత అనే అంశంపై మూడు రోజులు పాటు పాత ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధికారులు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు శిక్షణ పొందాల్సి ఉంది. అయితే తొలిరోజు గ్రామ కార్యదర్శులు పూర్తిస్థాయిలో హాజరుకాగా, సర్పంచులు, ఉప సర్పంచులు 8 మంది వరకు మాత్రమే హాజరు కావడం కనిపించింది. మండలంలో 30 పంచాయితీల సర్పంచులు, ఉప సర్పంచులు ఉండగా, తక్కువ మంది మాత్రమే శిక్షణకు హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత మరింత మెరుగు కోసం తీసుకోవాల్సిన చర్యలలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమైనది. ఇలాంటి శిక్షణ ద్వారా మరింత మెరుగైన ఫలితాలు గ్రామాల్లో సాధించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి శిక్షణ కల్పిస్తున్న ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత సర్పంచులపై ఉంది. అయితే, సర్పంచులు డుమ్మా వెనుక మండల కార్యాలయ అధికారుల సమాచార లోపమా? మరి ఏదైనా కారణం ఉందా? అన్నది దేవుడికే ఎరుక.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆల్ పెన్ష నర్స్ అసోసియేషన్ డివిజన్ నాయకులను బన్సీలాల్ సన్మానించిన జిల్లా కలెక్టర్







**భద్రాద్రి కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ నాయకులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆర్టీసీ విభాగం నుండి మత్తయ్య మరియు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల నుండి బన్సీలాల్ ఇరువురుకు సాలువాలు కప్పి మెమొంటోలు అందజేశారు. వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా పక్షాన భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కోశాధికారి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు ఇందులో పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** అన్నదాతల సంక్షేమమే ధ్యేయముగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ రెండో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమం స్థానిక శ్రీ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున రైతులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతన్న పక్షపాతిగా ప్రభుత్వము నిరంతరం పనిచేస్తుందన్నారు. గత వైకాప ప్రభుత్వం 13 వేల 500 మత్రమే అందజేయగా ప్రస్తుత తమ ప్రభుత్వం 20,000 రూపాయలు రైతులకు అందజేస్తుందన్నారు. అలాగే రైతులు పండించిన పంటలు దళారుల పాలు కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నవంబర్ నెలలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 26 గంటల్లో చెల్లింపులు చేయడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలలోనే మేనిఫెస్టో హామీలు అన్ని అమలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మన జిల్లా వ్యక్తి కావడం పారిశ్రామికంగా జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకా శాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు,మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ పుస్తకాల అందజేత




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపడుతున్న కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమంలో భాగంగా గంగచోల్లపెంట, భూదేవిపేట, మర్రివలస గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్ కనకల సుబ్రహ్మణ్యం బుధవారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ బొత్స అప్పల నరసయ్యకు పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అప్పల నరసయ్య క్లస్టర్ ఇంచార్జ్ సుబ్రమణ్యమును అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లాన త్రినాధ రావు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఉజ్జూరు శ్రీను, కోటి పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సీఎం ప్రధాన లక్ష్యం

**- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఆగని సంక్షేమం - అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కింద రైతులకు రెండో విడత 7 వేలు జమ**

**- అన్నదాతలను వృద్ధిలోకి తీసుకు రావాలన్నదే సీఎం తపన - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామ నారాయన రెడ్డి**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన లక్షమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల జమ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో నిర్వహించిన జిల్లా సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జేసి ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో పావని, వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, వైఎస్ఆర్ కడప జిల్లా, పెండ్లిమర్రి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమాలను ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. జిల్లాలో 1.96 లక్షల మందికి 130.20 కోట్ల నిధులు



అందించారని వెల్లడించారు. ఈ కష్టకాలంలో ఒక్కొక్క రైతుకు 7 వేలు ఇవ్వడం శుభపరిణామంగా ఆయన చెప్పారు. రైతులు అంటే సీఎం చంద్రబాబు నాయుడుకి చాలా ఇష్టమని వారిని వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని సీఎం ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. ప్రతి ఎకరాకు నీరు అందిస్తానని సీఎం చెప్పారని,



అదే మన స్లోగన్ కావాలన్నారు. సీఎం చంద్రబాబు మాట ఇచ్చినట్లుగా ప్రతి ఎకరాకు తప్పకుండా నీటిని అందించే బాధ్యతను తీసుకుంటారని స్పష్టం చేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 46.22 లక్షల మంది రైతులకు రూ. 3,077 కోట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ చేశారని అన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ, ఎన్నికల హామీ మేరకు రెండో విడత కూడా అన్నదాత సుఖీభవ నిధులను సీఎం జమ చేశారని చెప్పారు. రైతుసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి మనమంతా తోడుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంత రైతుల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను మొదలు పెట్టేందుకు, ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి కృషి చేస్తానని మంత్రి ఆనం చెప్పారు.

ఈ రెండు ప్రధాన సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, సీఎం దృష్టికి తీసుకెళ్లి వీటి సాధనకు కృషి చేస్తామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తయితే మర్రిపాడు వరకు సోమశిల జలాలతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని, ఈ కాలువ ద్వారా 90 వేల మంది జనాభాకు తాగునీరు, 65 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి ఆనం చెప్పారు. తొలుత అన్నదాత సుఖీభవ... పీఎం కిసాన్ మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు.

# విక్రమ సింహపురి వర్సిటీలో ఘనంగా ముగిసిన 'స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్'


**- లక్ష్యసాధనతో పాటు వ్యక్తిత్వ వికాసం ముఖ్యం : వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు - ఉత్సాహంగా సాగిన ముగింపు వేడుకలు**










**కాకుటూరు (నెల్లూరు), (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవి ద్యాలయంలో నూతన విద్యార్థుల స్వాగతార్థం రెండు రోజుల పాటు నిర్వహించిన 'స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్' బుధవారం ఘనంగా ముగిసింది. విద్యార్థులకు విశ్వవిద్యాలయ వాతావరణం, విద్యావకాశాలు, సహపాఠ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిం చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకో వాలని సూచించారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, సంస్కారవంతమైన ప్రవర్తన అలవరచు కున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లా డుతూ, విశ్వవిద్యాలయం కల్పిస్తున్న విద్యా సదుపాయాలు, పరిశో ధనా అవకాశాలను నూతన విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన ప్రవర్తన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతాయని ఆమె తెలిపారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ ఆర్. ప్రభాకర్ ప్రసంగిస్తూ, విద్యార్థుల సంక్షేమం, ప్రతిభాపాటవాల కోసం వర్సిటీ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా వివిధ క్లబ్‌లు, కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లా డుతూ, విద్యార్థులు తమ అకడమిక్ ప్రయాణంలో సామాజిక బాధ్యత, నైతిక విలువలను పాటించాలని ఆకాంక్షించారు. తరగ తులకు క్రమం తప్పకుండా హాజరవుతూ, నిబద్ధతతో శ్రమిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమం చివరలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, ప్రతిభ కనబరచిన విద్యా ర్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్, అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత

**- 45 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాలా అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరులో నియోజక వర్గ పరిధిలోని 45 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 31.25 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను మంత్రి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. అలాగే పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రమాదాల్లో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా మొత్తాన్ని అందజేశారు. మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడు తున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఆటోమేటిక్ టెస్టింగ్ యంత్రం ఏర్పాటు చేయాలి

**- పట్టణాల్లో రహదారులు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి - ఎన్ సి ఎ పి ప్రమాణాలకు లోబడి కాలుష్యం ఉండాలి - ఎన్ సి ఎ పి జిల్లా కమిటీ మీటింగ్‌లో కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, (రాజధాని వార్తలు):** పట్టణాల్లో ఎన్‌సిఎపి ప్రమాణాలకు లోబడి కాలుష్యం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్‌లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రహదారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. విజయనగరం పట్టణంలో వాహన కాలుష్యం కొలిచేందుకు ఆటోమేటిక్ టెస్టింగ్ మెషీన్లను ఏర్పాటు చేయాలని రవాణా అధికారులకు సూచించారు. విజయనగరం పట్టణంలో ప్రమాణాలకు పైబడి కాలుష్య విలువలు గుర్తించడం జరిగిందని, కాలుష్యం తగ్గించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని అదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన 2.8 కోట్లు నిధులు విజయనగరం నగరపాలక సంస్థ వద్ద ఉన్నాయని వాటితో పెండింగ్‌లో ఉన్నపనులు అయిన పార్కులు అభివృద్ధి, ఎభైవేల మొక్కల పంపిణీ, వివిధ రహదారుల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సంవత్సరానికి గాను మహారాజా ఆసుపత్రి నుండి రైతుబజార్ వరకు ఉన్న రహదారి విస్తరణ పనులకు రూ 1.5 కోట్లు నిధులు కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ బి.సరిత, మునిసిపల్ కమీషనర్ నల్లనయ్య, డిసిఎస్ఓ మురళీనాథ్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహన్, డిహెచ్ఓ చిట్టిబాబు, ఏంవిఐ దుర్గాప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబం యోగక్షేమాలు తెలుసుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**- బొమ్మిరెడ్డి బాలుకు అండగా ఉంటామని భరోసా కల్పించిన మంత్రి ఆనం**






**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** పి4 కార్యక్రమంలో భాగంగా తన కుమార్తె, మార్గదర్శి ఆనం లీలా కైవల్యా దత్తత తీసుకున్న బంగారు కుటుంబం బొమ్మిరెడ్డి మల్లేశ్వరి కుమారుడు బొమ్మిరెడ్డి బాలు యోగక్షేమాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆత్మకూరులో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో బంగారు కుటుంబం యోగక్షేమాలను మంత్రి ఆనం ఆరా తీశారు. బాలుడు బొమ్మిరెడ్డి బాలుతో స్వయంగా మాట్లాడి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. మంత్రి వెంట ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావని ఉన్నారు.

# మేమిద్దరం వేరు కాదు.. ఒక్కటే - విభేదాల అపోహాలపై స్పష్టీకరణ



**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరులో జరిగిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మధ్య విభేదాలున్నాయని, దూరమయ్యామంటూ ఒక అపోహ ప్రచారంలో ఉండగా.. దానిని వారు ఖండించారు. తాము ఇద్దరం ఒకరికొకరం అన్నా అని పిలుపుకుంటామని చెప్పారు. ఇప్పుడు తాము ఇద్దరం రాజకీయాల్లో ఉన్నామని, ఒకే పార్టీలో ఉన్నామన్నారు. ఎంపీ, మంత్రి వేరు కాదని, ఇద్దరూ ఒకటేనని, ఎలాంటి పొరపొచ్చాలు లేవని వారు స్పష్టం చేశారు. కొందరు తమపై ఇలా ప్రచారం చేస్తున్నా రని, తాము వేరు కాదన్న విషయం మీడియా సాక్షిగా జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా తెలియాలన్నారు. ఎంపీ లేనిదే తాను లేనని, తాను లేనిదే వారు లేరని అన్నారు. తామిద్దరం కలిసే పనిచేస్తామని, కలిసే నడుస్తున్నామన్నారు. ఎప్పుడూ ఆప్యాయంగా ఉంటామని, బయట అపోహలు నమ్మవద్దని వివరించారు. ఇంకా ఎవరైనా ఆ అపోహాలో ఉంటే వారికే నష్టమని, తాము విడిపోయే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల రెండు కార్యక్రమాల్లో కలవాలని అనుకున్నా.. కలవలేకపోయామని, ఇప్పుడు తమకు ఆ సమయం దొరికిందన్నారు. జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

# సంపాదకీయం


## బీహార్ తీర్పు ఏ మార్పులకు సంకేతం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మీరు ఎలా పరిగణిస్తున్నారు? దేశ రాజకీయాలలో రాబోయే మార్పుల స్వరూప స్వభావాలకు చిహ్నంగానా? బిహార్ ఓటర్ల తీర్పును మీరు అలా చూడాలనే మీడియా అభిలషిస్తోంది సుమా! చకితపరిచిన, అదరగొట్టిన ఆ ప్రజా తీర్పు కేవలం ఒక రాష్ట్ర ప్రజల తీర్పు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జైత్రయాత్ర పునరారంభానికి ఒక నాంది కూడా. ఇదిగో, ఈ సానుకూల కథనానికి ఒక విరుద్ధ దృక్కోణం కూడా ఉన్నది: ఎన్నికలు అర్థం పర్థం లేనివి. ఎన్నికలలో పాల్గొని, దగాకోరు ఎన్నికలకు శాసనసమ్మతి కల్పించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వ నిరంకుశాధికార పాలనను మీరు సవాల్ చేయలేరని బిహార్ నిరూపించింది. ఈ రెండు అభిప్రాయాలలో సత్యమూ ఉన్నది, కట్టుకథా ఉన్నది. రాజకీయ వాస్తవికత గురించి విస్తృత, దీర్ఘకాలిక, లోతైన అవగాహనపైనే ఈ సత్యాసత్యాలు ఆధారపడి ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశ రాజకీయ ప్రస్థానంలో 'బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఒక ముఖ్యమైన మలుపు' అన్న భావనకు మూడు అంచనాలు ప్రాతిపదికగా ఉన్నాయి: ఒకటి- ఆ తీర్పు అనూహ్యమైనదిబీ రెండు- ప్రబల రాజకీయ ధోరణులను విచ్ఛిన్నం చేసిందిబీ మూడు- ఆగామి రాజకీయ పరిణామాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ మూడూ సందేహాస్పదమైనవే. నిశితంగా పరిశీలిద్దాం. తొట్టతొలుత మనం గుర్తించవలసిన వాస్తవం: బిహార్ రాజకీయ ప్రస్థానం విశాల భారతదేశానికి కాదు కదా, ఇరుగు పొరుగు హిందీ రాష్ట్రాల రాజకీయ ప్రస్థానానికి కూడా ప్రాతినిధ్యం వహించదు. ఉత్తర భారతావనిలో ఒక సమస్థాయి భాగస్వామితో పొత్తు పెట్టుకోవడానికి బీజేపీకి తప్పనిసరి అయిన ఏకైక రాష్ట్రం బిహార్. ఆ రాష్ట్రంలోని రాజకీయాల వైచిత్రి పొరుగు రాష్ట్రమైన జార?ండ్‌లోనే ఏ మాత్రమూ ప్రతిబింబించదు. ఇక బెంగాల్‌ను బిహార్ ధోరణులు ప్రభావితం చేయడమనేది జరగని మాటబీ రెండు- బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు గత ఏడాది లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేదు. బిహార్‌లో ఎన్డీఏ తన ప్రాబల్యాన్ని కొనసాగించింది. 174 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్డీఏ, ప్రత్యర్థి కూటమి మహాగఠ్ బంధన్ (ఎమ్‌జీబీ)పై 8 శాతం ఓట్ల ఆధిక్యతతో తిరుగులేని ముందంజలో ఉన్నది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలు ఆ ఆధిక్యతను మరింతగా పెంచాయేకానీ ఏ మాత్రమూ తగ్గించలేదు. రాష్ట్ర శాసనసభలోని 243 సీట్లలో 202 సీట్లను కైవసం చేసుకోవడమనేది నమ్మశక్యంగా కనిపించనప్పటికీ ఎమ్‌జీబీపై 1.2 శాతం పాయింట్ల అదనపు ఓట్ల ఆధిక్యత మూలంగానే అంత అత్యధిక సంఖ్యలో సీట్లను ఎన్డీఏ గెలుచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికల అనంతరం జరిగిన హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్షాలు ఘోరంగా ఓడిపోయాయి. ఈ దృష్ట్యా బిహార్‌ను ఆ రాష్ట్రాల సరసన చేర్చకూడదు. బిహార్ రాజకీయాల మౌలిక వాస్తవాలను అర్థం చేసుకున్నవారికి అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఊహించనిదేమీ కాదు. 2005 నుంచీ మూడు ప్రధాన పార్టీల ఆర్‌జేడీ, జేడీ(యూ), బీజేపీలలో రెండు పార్టీల సంకీర్ణం, (2020లో మినహా) మంచి మెజారిటీతో గెలుస్తూ వస్తున్నది. సాధారణ వాస్తవం ఏమిటంటే ప్రత్యర్థి ఎమ్‌జీబీ కంటే ఎన్డీఏ చాలా పెద్ద రాజకీయ సంకీర్ణం. గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే ఎన్డీఏకు 5 పాయింట్ల ఆధిక్యత ఉన్నది. ఎన్డీఏ సామాజిక సంకీర్ణం కూడా ఎమ్‌జీబీ సామాజిక సంకీర్ణం కంటే చాలా పెద్దది. 32 శాతంగా ఉన్న ఎమ్‌జీబీ ప్రధాన మద్దతుదారులు (ముస్లిం యాదవ్), ఎన్డీఏకు 28 శాతం ప్రధాన మద్దతుదారులైన (అగ్రకులాలుం కుర్మీంకుష్వాహంబనియా/ తెలింపాశ్వాన్) సామాజిక వర్గాల కంటే అధికమే. అయితే ఎమ్‌జీబీకి సహాయక మద్దతుదారులుగా 10శాతం (మల్లాంరవిదాసింతన్తి / పాన్) సామాజిక శ్రేణుల జన సంఖ్య, ఎన్డీఏ వైపు మొగ్గే 20 శాతం హిందూ ఈబీసీల కంటే తక్కువ. అంతేకాకుండా ఆ పది శాతం సామాజిక శ్రేణులలో విధిగా ఎమ్‌జీబీకే ఓటు వేసే నిబద్ధత కూడా తక్కువే. ఎన్డీఏకు మొదటి నుంచీ అనుకూలతలు ఉన్నాయనేది స్పష్టం. సామాజిక సమీకరణాలను మార్చడం లేదా సమస్త కులాల వారినీ ఆకట్టుకునే విధంగా ప్రభావదాయక ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా పరిస్థితులను తనకు అనుకూలం చేసుకునే విషయంలో ఎమ్‌జీబీకి మరింత బరువు బాధ్యతలు ఉన్నాయి. ఈ దిశగా ప్రతిపక్ష కూటమి కొన్ని ప్రయత్నాలు చేయక పోలేదు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వోద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే చాలా ఆలస్యంగా ఇచ్చిన ఆ హామీలు చాలా స్వల్ప ప్రభావాన్ని మాత్రమే చూపాయి. వివిధ పెన్షన్ పథకాల కింద చెల్లించే మొత్తాలను పెంచడమే కాకుండా విద్యుత్ చార్జీలను తగ్గించడంతో పాటు ప్రతి మహిళకు రూ.10 వేలు చెల్లించడం ఎన్డీఏ విజయానికి విశేషంగా దోహదం చేసింది. ముఖ్యమంత్రి నితీశ్కుమార్ తొలుత అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళా ఓటర్లను తిరుగులేని మద్దతుదారులుగా చేసుకోవడానికి చేసిన వివిధ ప్రయత్నాలు కూడా బాగా కలిసి వచ్చాయి. ఈ వాస్తవాలతో పాటు నితీశ్ కుమార్ విషయంలో ప్రభుత్వ వ్యతిరేకత తక్కువగా ఉండడం కూడా ఎన్డీఏ ఘన విజయానికి దోహదం చేసింది. రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ ప్రతి విషయంలోనూ విఫలమయ్యాయని, బీజేపీ చాలా నైపుణ్యంతో వ్యవహరించిందని మనం భావించనవసరంలేదు. తీర్పు కలిగించిన విస్మయం, దిగ్భ్రాంతి మీడియా కల్పించినవే. ఎన్డీఏ సర్కార్ మళ్లీ గెలవడంపై పలువురు విమర్శకులకు కలిగిన దిగ్భ్రాంతి సరైన ప్రతిస్పందన కాదని నేను భావిస్తున్నాను. బిహార్ పరిణామాలను సుదూర ప్రదేశాలలో ఉండి, సామాజిక మాధ్యమాల ద్వారా గమనిస్తున్న వారికి ఎమ్‌జీబీ ముందంజలో ఉన్నదనేది తప్పుడు భావనే అని చెప్పి తీరాలి.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ - రైతుల ఖాతాలో రూ 90. 59 కోట్లు జమ

**అమలాపురం, (రాజధాని వార్తలు):** రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సహాయాన్ని నేరుగా రైతుల ఖాతాలో జమ చేసి ఆదుకుంటుందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు మతుకుమిల్లి శ్రీ భరత్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పెండ్లిమర్రి నుంచి రైతుల బ్యాంకు ఖాతాలలో అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు, 21వ పీఎం కిసాన్ నిధులను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. అన్నదాత సుఖీభవ, ఎంపీ కిసాన్ పథకాల నిధులను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని పిల్లి వెంకట్రావు కోకోనట్ సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ నుండి ఎంపీ శ్రీ భరత్, అమలాపురం శాసనస భ్యులు అయితాబత్తుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, అమ్ముడా చైర్మన్ మల్లాడ స్వామి నాయుడు, జిల్లా అధికారులు, రైతాంగం తిలకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని ఆ దిశగా రైతాంగాన్ని అన్నివిధాల ఆదుకోవడం జరుగుతుందని ఎంపీ శ్రీభరత్ అన్నారు. రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంలో రెండో విడత రూ. 5 వేలు పెట్టుబడి సహాయం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత కింద నిధులు అర్హులైన రైతుల ఖాతాల్లో డిబిటి ద్వారా నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.




ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పరమావధిగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక మద్దతును కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు అందిస్తున్నాయన్నారు. జిల్లావ్యా ప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిధుల విడుదల కార్య క్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహాయంతో మరోసారి రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా నగదు జమ చేసి, వ్యవసాయ రంగాన్ని ఉత్సాహపరిచేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని ఆ దిశగా సేంద్రియ ఉత్పత్తుల సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. డ్రోన్ టెక్నాలజీతో వరి సాగులో రెండవ దఫా నానో యూరియా వాడి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలన్నారు. అదేవిధంగా అవుట్ ఫుట్ అధికంగా ఉన్న వంగడాలను సాగు చేసి వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. రాబోయే రోజులలో మార్కెట్లో డిమాండ్ ఉన్న మరిన్ని నూతన వరి వంగడాలను సాగు చేయాలని సూచించారు.ప్రతి రైతుకుటుంబానికి అన్న దాత సుఖీభవ క్రింద రూ.5 వేలు, పిఎం కిసాన్ రూ.2 వేలు కలిపి రూ.7 వేలు నేరుగా ఖాతాలోకి జమ చేయడం రైతులకు ఆర్థిక వెసులుబాటుగా నిలుస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,34,439 మంది రైతులకు అన్నదాత సుఖీభవ రెండో విడత కింద రూ.5 వేలు చొప్పున రూ 67.22 కోట్లు, పీఎం కిసాన్ జిల్లా వ్యాప్తంగా 21వ విడత కింద రూ. 2 వేలు చొప్పున 1,16,852 మంది రైతులకు రూ 23.37 కోట్లు కలిపి మొత్తం రూ.90.59 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. అర్హత గల ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. అన్న దాత సుఖీభవ రూ.14 వేలు మూడు విడతలో, పీఎం కిసాన్ మూడు విడతల్లో రూ.6 వేలు మొత్తం రూ.20 వేల నగదును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి సంవత్సరానికి జమ చేస్తారన్నారు. రైతు లకు పంట పెట్టుబడి ఖర్చులైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీ ఖర్చులు ఇతర వ్యవసాయ అవసరాలను తీర్చడానికి ఈ సహాయం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే ఆర్థిక భద్రత రైతులపై అప్పుల భారాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ పథకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించి, వ్యవసాయంలో పెట్టుబడికి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు మెట్ల రమణబాబు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి బోసు బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి కే వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్టు

### - రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలింపు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో సంచలనం రేపిన అమలాపురం పట్టణం, ఐ-మైండ్స్ స్కూల్ విద్యార్థిని కిడ్నాప్ ఉదంతంలో ముద్దాయికి 14 రోజుల రిమాండ్ విధించారు. వివరాల్లోకి వెళితే ఈనెల 10వ తేదీన స్కూల్ నుంచి వస్తున్న 10 సం.బాలికను వరసకు మావయ్య అయిన మట్టపర్తి దుర్గా నాగ సత్యమూర్తి అలియాస్ చంటి అనే యువకుడు మోటార్ సైకిల్‌పై వచ్చి బాలికను కిడ్నాప్ చేసి అటునుంచి బాలికను కాకినాడ తీసుకు వెళ్లాడు. నీ కూతురు క్షేమంగా తిరిగి రావాలంటే తను పంపిన యూపీఐ క్యూఆర్ కోడ్ స్కానర్‌కు డబ్బులు పంపించాలని బాలిక తల్లిదం డ్రులను బెదిరించాడు. భయపడను బాలిక తండ్రి డబ్బులు పంపగా డబ్బులు గుంజుకున్న యువకుడు బాలికను అదేరోజు రాత్రి గన్నవరం మండలం బెల్లంపూడి పరిసర ప్రాంతాలలో వదిలి పరారయ్యాడు. బాలిక తండ్రి కముజు వెంకటరమణ పిర్యాదు మేరకు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదు చేసిన అమలాపురం డీఎస్పీ టి.ఎస్. ఆర్.కె.ప్రసాద్ పర్యవేక్షణలో పట్టణ సి.ఐ వీరబాబు,ఎస్సైలు టి.శ్రీనివాస్, జోషిలు మూడు టీంలుగా ఏర్పడి కాకినాడ పరిసర ప్రాంతాలు, పి.గన్నవరం మండలం ముంగండ, పోత వరం, కారుపల్లి గ్రామాలలో రాత్రి సమయంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి, కేసు నమోదు చేసిన 11 గంటల వ్యవధిలోనే, కిడ్నాప్ కాబడిన బాలిక ఆచూకీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. పి.గన్నవరం మండలం, ముంగండ గ్రామానికి చెందిన ముద్దాయి మట్టపర్తి దుర్గా నాగ సత్యమూర్తి అలియాస్ చంటి (25 సం.లు)ని బుధవారం ఉదయం అమలాపురం పట్టణ సి.ఐ వీరబాబు పర్యవేక్షణలో ఎస్సై టి.శ్రీనివాస్ మరియు సిబ్బంది పోతవరం గ్రామంలో అరెస్ట్ చేసి ముద్దాయి నుంచి నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, 2 సెల్ ఫోన్లు, బాలిక యొక్క స్కూల్ బ్యాగ్, లంచ్ బ్యాగ్, జత స్కూల్ షూలు స్వాధీనపరచుకొని రిమాండ్ నిమిత్తం అమలాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా కోర్టు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. జరుగుతుంది. ఈ కేసులో బాలికను త్వరగా గుర్తించి తల్లి దండ్రులకు అప్పగించినందుకు, పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకుని కోర్టులో హాజరు పరిచిన అమలాపురం పట్టణ సీఐ వీరబాబు, ఎస్సైలు శ్రీనివాస్, జోషి, సిబ్బందిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు.

# రెండవ విడత అన్నదాత సుఖీభవ..పిఎం కిసాన్ కార్యక్రమం

### - సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట రెండవ విడత అన్నదాత సుఖీభవ – పి ఎం కిసాన్ కార్యక్రమం సం దర్భంగా సుళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వరినాట్లు వేశారు. బుధవారం మధ్యాహ్నం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరస్తున్న రెండవ విడత అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్‌లో భాగంగా పెళ్లకూరు మండలం చిన్న చావలిగ్రామం దగ్గర ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో రైతులు, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి కలెక్టర్ ఆర్ ఎన్ ఆర్ 15048 రకం వరి నాట్లను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, తగు సమయంలో ఎరువులు అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వరి నాట్లకు ఖర్చు వివరాలు తెలుసుకుని, పంటకు మందులను డ్రోన్ ద్వారా పిచకారి చేస్తే రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. కావున డ్రోన్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ ప్రవీణ్, అగ్రికల్చర్ జెడి ప్రసా దరావు, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరును అన్ని రంగాలలో అగ్ర గ్రామిగా చేస్తాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరును అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల వేగం పెంచినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో మంత్రి పర్యటించారు. అధునాతన హంగులతో నిర్మించనున్న మినీ బైపాస్ రోడ్ పనులను స్వయంగా పరిశీలించారు. ఆత్మకూరుకు పూర్వ వైభవం కోసం, యువత కలలను సాకారం చేసే దిశగా నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణాన్నీ SAAP అధికారులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ డ్రింకింగ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. కాలంగా పెండింగ్లో ఉన్న స్పోర్ట్స్ స్టేడియం పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు మంత్రి చెప్పారు. ఆంజనేయ స్వామి గుడి వద్ద మినీ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు కూడా వేగంగా జరుగుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను సమీకరించి అభివృద్ధి పనులను పట్టా లెక్కిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి ఆనం ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారాంత ప్రజా అభ్యర్ధనల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి, వారికి సంబంధించిన సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా అభ్యర్ధనల పరిష్కార పద్ధతి మా పరిపాలనకు మూలస్తంభమని, ప్రతి వినతిని అధికారులు అత్యంత గౌరవంగా, బాధ్యతగా తీసుకుని పరిష్కరించేలా, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిజమైన లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# స్వమిత్వా సర్వేను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట మండలంలో జరుగుతున్న స్వమిత్వా సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పూడేరూ సచివాలయంలో జరిగిన స్వమిత్వా గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామ కంటాలలో ఇల్లు నిర్మించుకున్న వారికి రెవెన్యూ అధికారులు స్వమిత్వా కార్యక్రమంలో సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వనున్నారని తెలియజేశారు. ప్రజలు రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉండి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్ శాంతమ్మ, సెక్రటరీ శేఖర్, మండల సర్వేయర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బంగారపు బట్టలతో బ్యూటీ దబిడి దిబిడి..!



మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఉత్తరాది ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. బాస్ పార్టీ అంటూ ప్రత్యేక పాట చేయడం ద్వారా ఒక్కసారిగా సౌత్‌లో పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాట సూపర్ హిట్ కావడంతో తెలుగులో మరిన్ని ఐటెం సాంగ్స్ చేసే అవకాశాలు దక్కించుకుంది. ఊర్వశి అందాల ఆరబోత మాత్రమే కాకుండా డాన్స్ తో మెప్పిస్తుంది. అందుకే ఆమెకు ఎక్కువ ప్రత్యేక పాటల్లో కనిపించే అవకాశాలు దక్కాయి. 2023లో ఏకంగా నాలుగు ప్రత్యేక పాటల్లో ఊర్వశి రౌతేలా కనిపించింది. మొదటగా బాస్ పార్టీ పాటతో వాల్తేరు వీరయ్య సినిమాలో కనిపించిన ఈ అమ్మడు ఆ తర్వాత వరుసగా ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో తన అందంతో మెప్పించింది. తన డాన్స్ తో సర్‌ప్రైజ్ చేసి సరికొత్త ఎనర్జిని ఈ అమ్మడు వెండి తెరపై చూపించి ఆకట్టుకుంది. ఊర్వశి రౌతేలా ఈ ఏడాది ఆరంభంలో బాలకృష్ణతో కలిసి వచ్చిన 'డాకు మహారాజ్' సినిమాతో మెప్పించింది. డాకు మహారాజ్‌లో ఊర్వశి కేవలం పాటలో వచ్చి పోయే నటిగా మాత్రమే కాకుండా సినిమాలో ఉండే కీలక నటి పాత్రలో కనిపించింది. పాట వచ్చి దాదాపు ఏడాది అవుతున్నా ఇప్పటికీ ఊర్వశి కనిపించిన వెంటనే దబిడి దిబిడి బ్యూటీ అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. డాకు మహారాజ్ హిట్ తో బాలీవుడ్‌లో మరింతగా ఈఅమ్మడు బిజీ అయింది. ఫ్యాషన్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, ఆకర్షణ కల్పించుకునేందుకుగాను ఈ అమ్మడు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉంటుంది. అందుకే ఎక్కువ శాతం ఫ్యాషన్ షో లకు విభిన్నమైన ఔట్ ఫిట్స్ తో హాజరు కావడం మనం చూస్తూ ఉంటాం. అందుకే ఈ అమ్మడు రెగ్యులర్‌గా వార్తల్లో నిలుస్తుంది అని ఆమె అభిమానులు సోషల్ మీడియా ద్వారా అంటూ ఉంటారు. తాజాగా ఈ అమ్మడు ఏకంగా ఏడు కోట్ల బంగారం కలిగి ఉన్న డ్రెస్‌ను ధరించడం ద్వారా వార్తల్లో నిలిచింది. గతంలో విభిన్నమైన డ్రెస్‌లు, ఖరీదైన డ్రెస్‌లు ధరించడం ద్వారా వార్తల్లో నిలిచిన ఈ అమ్మడు ఈసారి ఏకంగా కోట్ల విలువ చేసే బంగారం కలిగి ఉన్న ఔట్ ఫిట్ ను ధరించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలోనూ ఈమె గురించి మాట్లాడుకునేలా చేసింది. సాధారణంగానే ఇలాంటి ఔట్ ఫిట్స్‌ను సెలబ్రిటీలు వేసుకోవడానికి వెనుకాడుతారు. అత్యంత బరువు కలిగి ఉండటంతో పాటు, చాలా అసౌకర్యంగా ఉంటుంది. కానీ ఊర్వశి రౌతేలా మాత్రం అంతటి బరువైన డ్రెస్ వేసుకుని ఒక అవార్డ్ వేడుకలో పాల్గొనడం, గంటల తరబడి అదే డ్రెస్‌తో కనిపించడం చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేసింది. నిజంగానే ఊర్వశి చాలా గ్రేట్ అంటూ నెటిజన్స్, ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల ఊర్వశి రౌతేలా గ్రాజియా మింట్రా గ్లామీ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొంది. ఆ అవార్డ్‌ను అందుకున్న సమయంలో ఊర్వశి రౌతేలా లుక్ గురించి చాలా మంది మాట్లాడుకుంటున్నారు. విభిన్నమైన హెయిర్ డ్రెస్ చేయించుకున్న ఈ అమ్మడు పూర్తిగా ఔట్ ఫిట్ విషయంలో జాగ్రత్త పడ్డట్లుగా అనిపిస్తుంది. బ్లాక్ ఔట్ ఫిట్‌పై ప్యూర్ గోల్డ్ తో వేసిన డిజైన్ తో ఊర్వశి మెరిసింది. సాధారణంగానే ఈ అమ్మడు చాలా అందంగా ఉంటుంది, ఇప్పుడు బంగారంతో మెరిసి పోతున్న కారణంగా మరింత అందంగా ఈమె ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా బాలీవుడ్‌లో మూడు నాలుగు సినిమాలతో బిజీ బిజీగా ఉంది. మరో వైపు తెలుగులోనూ ఒక సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించేందుకు ఓకే చెప్పిందట. ఆ పాటకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# కృతి ఇక వాటికి కూడా సై అనేస్తుందా..?



ఉప్పెనతో తెరంగేట్రంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న హీరోయిన్ కృతి శెట్టి ఆ సినిమా ఇచ్చిన పుష్‌తో ఏకంగా అరడజను సినిమాలు ఆగకుండా చేసింది. మొదటి సినిమా తర్వాత వచ్చిన శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు అమ్మడిని ఒడ్డున పడేసినా నెక్స్ట్ ఇక చేసిన ప్రతి సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక వరుస ఫ్లాపుల వల్ల కృతి శెట్టికి ఛాన్స్‌లు కూడా కరువయ్యాయి. చివరగా శర్వానంద్‌తో కృతి శెట్టి చేసిన మనమే సినిమా కూడా డిజప్పాయింట్ చేయడంతో అమ్మడు ఇక మరింత రిస్క్‌లో పడింది. తెలుగులో అవకాశాలు లేవు కానీ తమిళ్‌లో కృతి శెట్టికి ఛాన్స్‌లు వచ్చాయి. అక్కడ రవి మోహన్‌తో జినీ సినిమా చేస్తున్న కృతి శెట్టి ప్రదీప్ రంగనాథన్‌తో ఎల్ఐకె కూడా చేసింది. ఈ రెండు సినిమాలు కూడా డిసెంబర్‌లో రిలీజ్ కాబోతున్నాయి. తమిళ్ లో తన కెరీర్ బాగుండాలి అంటే కృతి శెట్టి ఈ సినిమాలతో కచ్చితంగా హిట్టు కొట్టాల్సిందే. ఐతే ఈమధ్య అమ్మడు ఫోటో షూట్స్‌లో కూడా గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. కృతి శెట్టి ఫోటో షూట్స్ ఎప్పుడూ సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నాయి. ఐతే తనకు తొలి హిట్ ఇచ్చిన టాలీవుడ్‌ని దూరం చేసుకోవడం ఇష్టం లేని అమ్మడు ఎలాంటి అవకాశం ఇచ్చినా నాకు ఓకే అనేస్తుందట. ప్రస్తుతం లీడ్ హీరోయిన్ ఛాన్స్‌లు కష్టమని భావించిన కృతి శెట్టి స్టార్ సినిమాల్లో ఒక స్పెషల్ సాంగ్ ఛాన్స్ ఇచ్చినా చేయడానికి నేను రెడీ అంటుందట. కృతి శెట్టి స్పెషల్ సాంగ్ చేస్తే ఇప్పుడు అమ్మడు చేస్తున్న గ్లామర్ ఫోటో షూట్స్‌కి పర్ఫెక్ట్ ఆప్షన్ అనేలా ఉంటుంది. కృతి శెట్టి కూడా ఇండస్ట్రీలో ఎప్పుడూ మనం అనుకున్న ఆఫర్లు రావడం కష్టం. ఒక్కోసారి అవకాశాలు వస్తున్న మార్గంలో మనం వెళ్లాల్సిందే అన్నట్టుగా ఆలోచిస్తుందట. మరి అమ్మడు నిజంగానే స్పెషల్ సాంగ్స్‌కి సై అంటుందా లేదా అన్నది చూడాలి.

ఉప్పెనతో తెలుగు తెరకు మరో టాలెంటెడ్ క్యూట్ లుక్స్ హీరోయిన్ వచ్చిందని అనుకున్న ఆడియన్స్ అంతా కృతి ఫెయిల్యూర్స్ చూసి అవాక్కవుతున్నారు. తెలుగులో ఒకే ఒక్క ఛాన్స్ కోసం కృతి శెట్టి చాలా ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఐతే ఆ ఛాన్స్ ఇచ్చి ఆమెను ఎవరు ఎంకరేజ్ చేస్తారన్నది చూడాలి. ఎలాగు కృతి శెట్టి చేస్తున్న ఎల్.ఐ.కె తెలుగులో కూడా రిలీజ్ ఛాన్స్ ఉంటుంది. సో అలా అయినా తెలుగు ఆడియన్స్ ముందుకు మరోసారి అమ్మడు తన టాలెంట్ చూపించే అవకాశం అందుకుంటుంది.

# మరో టాలీవుడ్ డైరెక్టర్‌కు సూర్య ఛాన్స్ ఇస్తారా?



ప్రస్తుతం ఇతర భాషల హీరోలందరూ తెలుగు భాషపై ఫోకస్ చేస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ స్థాయి ప్రపంచ స్థాయికి ఎదుగుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ తెలుగులో సినిమాలు చేయడానికి, తెలుగు డైరెక్టర్‌తో కలిసి వర్క్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మరీ ముఖ్యంగా కోలీవుడ్ హీరోలు ఎక్కువగా ఈ విషయంలో ఆసక్తి చూపిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ సినిమా చేయగా, దళపతి విజయ్ వంశీ పైడిపల్లి దర్శకత్వంలో వారసుడు చేశారు. ఆ తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వంలో ధనుష్ సర్ మూవీ చేయగా, ఇప్పుడు అదే వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య ఓ సినిమాను చేస్తున్నారు. ప్రస్తుతం వెంకీ అట్లూరి సినిమాతో బిజీగా ఉన్న సూర్య ఇప్పుడు మరో తెలుగు డైరెక్టర్‌తో పని చేసే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ తన తర్వాతి సినిమాను సూర్యతో చేయడానికి డిస్కషన్స్ చేస్తున్నారని, రీసెంట్‌గా వివేక్ సూర్యను కలిసి స్టోరీ నెరేషన్ కూడా ఇచ్చారని తెలుస్తోంది.

బ్రోచేవారెవరురా, అంటే సుందరానికీ, సరిపోదా శనివారంలాంటి విభిన్న సినిమాలకు దర్శకత్వం వహించి మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ ఇప్పుడు కోలీవుడ్ హీరో సూర్యతో సినిమా చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. వివేక్ చెప్పిన కథ సూర్యకు నచ్చిందని, ఈ టాలెంటెడ్ డైరెక్టర్ తో వర్క్ చేయడానికి సూర్య ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని అంటున్నారు. అయితే ఇప్పటివరకు ఏదీ ఫిక్స్ అవలేదు. సూర్య నుంచి ఫైనల్ డెసిషన్ ఎప్పుడొస్తుందా అని వివేక్ ఎదురుచూస్తున్నారని సమాచారం. ఇదిలా ఉంటే వివేక్ ఆత్రయే సూర్య కంటే ముందు కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్‌కు కూడా ఓ కథ చెప్పారని గతంలో వార్తలొచ్చాయి కానీ ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు గురించి ఎలాంటి అనౌన్స్‌మెంట్ రాలేదు. ఇక సూర్య విషయానికొస్తే ప్రస్తుతం వెంకీ అట్లూరి సినిమాతో బిజీగా ఉన్న అతను, గత కొన్ని సినిమాలుగా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్నారు.

ఈసారి ఎలాగైనా ఈ సినిమాతో మంచి హిట్ అందుకుని సాలిడ్ కంబ్యాక్ ఇవ్వాలని వెంకీ సినిమాపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్న సూర్య, మరో టాలీవుడ్ డైరెక్టర్‌కు ఛాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి.

# నేషనల్ అవార్డ్ మ్యూజిక్ డైరెక్టర్‌తో ఘట్టమనేని వారసుడు..?



ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో తెరంగేట్రానికి రెడీ అవుతున్నాడు. ఘట్టమనేని రమేష్ వారసుడు జయకృష్ణ తన తొలి సినిమా ప్రయాణం మొదలు పెట్టాడు. టాలెంటెడ్ డైరెక్టర్ అజయ్ భూపతితో జయకృష్ణ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా గురించి రీసెంట్‌గా ఒక పోస్టర్ వచ్చింది. తిరుపతి ఏడుకొండల బ్యాక్ డ్రాప్ చూపిస్తూ అజయ్ భూపతి ఈమధ్యనే ఒక కాన్సెప్ట్ పోస్టర్ వదిలాడు. ఐతే అందులో డీటైల్స్ ఏవి ఇవ్వలేదు. ఐతే మొత్తానికి ఒక ఇంట్రెస్టింగ్ కథతోనే జయకృష్ణ తొలి సినిమా రాబోతుంది అని తెలుస్తుంది. ఘట్టమనేని ఫ్యామిలీ హీరో తొలి సినిమాకు ఈసారి అజయ్ భూపతి క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్.. నేషనల్ అవార్డ్ విన్నర్ మ్యూజిక్ డైరెక్టర్‌ని లాక్ చేశారు.

అతనెవరో కాదు జీవీ ప్రకాష్ కుమార్. తమిళ్‌లో మ్యూజిక్ డైరెక్షన్ చేస్తూ హీరోగా సినిమాలు చేస్తున్న జీవీ ప్రకాష్ తెలుగులో మ్యూజిక్ డైరెక్టర్‌గా మాత్రం అదర గొట్టేస్తున్నాడు. అతను చేస్తున్న సినిమాలన్నీ కూడా మ్యూజికల్‌గా సూపర్ హిట్ అవుతున్నాయి. ఇప్పుడు అజయ్ భూపతి జయకృష్ణ సినిమాకు కూడా అజయ్ జీవీ ప్రకాష్ మ్యూజిక్ ఇంపాక్ట్ చూపించబోతుంది. ఐతే అజయ్ భూపతి సినిమాల్లో మ్యూజిక్‌కి చాలా ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా మంగళవారం లాటి సినిమాకు అజనీష్‌తో చాలా మంచి అవుట్ పుట్ తీసుకొచ్చాడు అజయ్. ఇప్పుడు జయకృష్ణ సినిమాకు జీవీ ప్రకాష్ పర్ఫెక్ట్ అని అతన్ని ఫైనల్ చేశారు. జీవీ ప్రకాష్ తప్పకుండా ఈ సినిమాకు ది బెస్ట్ మ్యూజిక్ ఇచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఇక జయకృష్ణ మొదటి సినిమాకే హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్స్ విషయంలో అజయ్ భూపతి ఎక్కడ కాంప్రమైజ్ అవ్వట్లేదు. సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుంచి 3వ తరం నటుడిగా అజయ్ భూపతి సినిమాతో ఎంట్రీ ఇస్తున్నాడు జయకృష్ణ. మరి ఈ యువ హీరో తాత వారసత్వాన్ని.. బాబాయ్ స్టార్ డంని కొనసాగించేలా చేస్తాడా లేదా అన్నది చూడాలి. జయకృష్ణ సరసన రషా తడాని హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను జెమినీ కిరణ్ నిర్మిస్తున్నారు. ఆరెక్స్ 100 తో కమర్షియల్ హిట్ అందుకున్న అజయ్ భూపతి రెండో సినిమా మహా సముద్రంతో ఆశించిన రేంజ్ ఫలితాన్ని అందుకోలేదు. ఇక నెక్స్ట్ మంగళవారం సినిమాతో ప్రేక్షకులను ఇంప్రెస్ చేసినా సరే ఈసారి మరో సాలిడ్ స్టోరీతో ఘట్టమనేని యువ హీరోతో వస్తున్నాడు అజయ్ భూపతి. తప్పకుండా ఈ సినిమాకు ఈ కాస్ట్ అండ్ క్రూ ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా అవుతుందని అంటున్నారు.

# అభివృద్ధికి చిరునామా చంద్రబాబు పాలన

**- గండవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఛైర్మెన్ గా వేమిరెడ్డి సిద్ధార్ధ రెడ్డి - వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి దాతృత్వం అభినందనీయం - పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో మండల వైసిపి నేతలు టిడిపిలో చేరిక - రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంలో సహకార సంఘ ఛైర్మెన్ చొరవ చూపాలి - ఎన్నికలకు చేసిన హామీలన్ని నెరవేరుస్తున్నాం, సూపర్ సిక్స్ - సూపర్ హిట్ - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కూటమి అధికారంలోనికి వచ్చిన 18 నెలల్లో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కొడవలూరు మండలం గండవరం గ్రామంలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆమె ఆవిష్క రించారు. అనంతరం శ్రీ ఉదయకాళేశ్వర ఆలయ కమిటి మరియు గండవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యక్రమాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి గారు సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఒ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి దాతృత్వంతో నిర్వహించిన బాలికలకు సైకిళ్ళ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె ఆలం మాలకొండయ్య నేతృత్వంలోని ఆలయ పాలకమండలికి దిశా నిర్దేశం చేస్తూ ఆలయ ఎంతో విశిష్టత కలిగిన శ్రీ ఉదయకాళేశ్వర స్వామి వారికి సేవ చేసే అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు. ఆలయ పవిత్రతను కాపాడాలని ఆలయ ఛైర్మెన్ మరియు కమిటీ సభ్యులకు హితోపదేశం చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో వేమిరెడ్డి సిద్దార్ధ రెడ్డి గండవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఛైర్మెన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిద్ధార్ధరెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునాదుల్లాంటివని వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. సహకార సంఘం ద్వారా రైతులకు రుణ సదుపాయాలతో విత్తనాలు, ఎరువుల సరఫరా చేసి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి అన్నదాతల ఆదుకునే బాధ్యత సహకార సంఘాలపై వుందన్నారు. అనుభవజ్ఞుల సలహాలు తీసుకొని రైతులకు అండగా వుంటూ పదవికి వన్నె తేవాలని సిద్దార్ధ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో కొడవలూరు మండల వైసిపి యువత అధ్యక్షులు రామిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డితో కలిసి పెద్ద సంఖ్యలో యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన యువకులకు కండువాలు కప్పిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వారిని పార్టీలోనికి ఆహ్వానించారు. పాత కొత్త నాయకులు సమన్వయంతో పని చేసి టిడిపి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, సీనియర్ టిడిపి నాయకులు జివిఎన్ శేఖర్ రెడ్డి, నీటి సంఘ అధ్యక్షులు కంచి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు కూటమి ప్రభుత్వంలో పెద్దపీట

**- బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి శంఖుస్థాపన - అగ్ని ప్రమాదాలే కాదు, ప్రకృతి వైపరీత్యాలలాంటి అత్యవసర సమయాల్లోనూ ఫైర్ సిబ్బంది చాలా అవసరం - ఫైర్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు - అగ్నిమాపక కేంద్ర నిర్మాణం బుచ్చి పట్టణ వాసుల 12 ఏళ్ళ కల : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న ఏకైక లక్ష్యంతో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్మిస్తున్న అగ్నిమాపక కేంద్రానికి ఆమె శంఖుస్థాపన చేశారు. బుచ్చి పట్టణ వాసులకు చిరకాల స్వప్నంగా వున్న ఫైర్ స్టేషన్ నిర్మాణానికి నిధులు సాధించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. శంఖుస్థాపన కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో దురదృష్టవశాత్తు ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే నెల్లూరు నుంచి ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయేదన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అగ్నిమాపక కేంద్రం నిర్మించడంతో కోవూరు నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రజల ప్రాణ, ఆస్థి భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేవలం అగ్ని ప్రమాదాలకే కాకుండా వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలలాంటి అత్యవసర సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు చాలా అవసరమన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. ప్రజల అవసరాలు గుర్తించి సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇటీవలే గ్రేడ్ – 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన బుచ్చి పట్టణానికి పూర్తి స్థాయిలో వసతులు సమకూర్చే కృషిలో భాగంగానే ఫైర్ స్టేషన్ నిర్మిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఫైర్ స్టేషన్ అధికారి వాకా శ్రీనివాసులు రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లతో పాటు టిడిపి రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి మండల గౌరవ అధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఎంవి శేషయ్య, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, బిజెపి, జనసేన నాయకులతో పాటు బుచ్చిరెడ్డి పాళెం టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**- వినతి పత్రాలు యిచ్చేందుకు బారులు తీరిన ప్రజలు - పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలే కోవూరు నియోజకవర్గంలో ప్రధాన సమస్య - స్థలం వుండి ఇళ్ళు కట్టుకోవాలంటే సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు విఆర్ఓ వద్ద పేర్లు నమోదు చేసుకోండి - ఇళ్ళు, ఇళ్ల పట్టాల లబ్దిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించను - తొలి విడతగా ఈ నెల 25 285 మంది లబ్దిదారులకు ఇళ్ళు అందచేయబోతున్నాం - నిరు పేదలకు ఇళ్ల కేటాయింపులో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలి - అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తాం - టిడిపి నాయకులు వారం రోజుల పాటు పేదలకు ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం కేటాయించాలి - సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండాలి - ప్రజా దర్బార్ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గ్రామ స్థాయిలో నాయకులు సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. బుచ్చి పట్టణ మరియు మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించి ఆమెకు వినతి పత్రాలను అందించారు. పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కావాలని ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతి పత్రాలు రావడంతో పేదల ఇళ్ల సమస్యలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందించారు. గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న పిఎంఎవై సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇంటి స్థలం వుండి ఇళ్ళు కట్టుకోవాలంటే సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు విఆర్ఓ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. బుచ్చి పట్టణ పరిధిలో తొలి విడతగా 285 మంది లబ్దిదారులకు ఈ నెల 25 న ఇళ్ళు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. పక్కా ఇళ్ళు, ఇంటి స్థలాల కేటాయింపులో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించనని ఆమె అధికారులను హెచ్చరించారు. నిరుపేదలకు ఇళ్ల కేటాయింపులో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తామని ఆమె హామీ యిచ్చారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, విఆర్ఒలు ప్రజలకు అందుబాటులో వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. కంప్యూటర్లు పని చేయడం లేదని కుంటి సాకులు చెప్పి లబ్దిదారుల ఎంపికలో జాప్యం జరగకుండా చూడాలని సచివాలయ సిబ్బంది మరియు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు ప్రక్రియను మండల తహసీల్దారులు పర్యవేక్షించాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు వారం రోజుల పాటు పేదలకు ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం కేటాయించాలన్నారు. వివిధ సమస్యలపై అందించే వినతి పత్రాలపై ఆధార్ మరియు మొబైల్ నెంబర్ వేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అర్జీదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీపీ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మండల టిడిపి గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, మండల బిజెపి, జనసేన నాయకులు టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు పాల్గొన్నారు.

# నేనూ రైతు బిడ్డనే అని చాటి చెప్పిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**- రేబాల సచివాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు - రైతులతో కలిసి పిఎం కిసాన్ యోజన పథకంపై ప్రధాని నరేంద్రమోడి ప్రసంగ వీక్షణం - నెల్లూరు జిల్లా వాతారవరణ పరిస్థితుల కారణంగా రానున్న ఖరీఫ్ సీజన్లో ముందుగానే ధాన్య సేకరణ చేసేలా ప్రభుత్వ హామీ - ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించండి - కోవూరు నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదు, వుంటే నా దృష్టికి తీసుకురండి - చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానం ప్రవేశ పెట్టాం - కౌలు రైతులు, డికెటి భూములలో సాగు చేసే రైతులకు కూడా యూరియా అందిస్తున్నాం - 20 ఏళ్లుగా పూడికతీయని సాగునీటి కాలువలలో సిల్ట్ క్లియరెన్స్ చేసి అన్నదాతలకు అండగా నిలిచాను - బురద కయ్యల్లో దిగి రైతులతో మమేకమై వరి నాట్లేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ యోజన అమలు సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రేబాల గ్రామ రైతులతో మమేకమయ్యారు. సచివాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బయో ఫర్టిలైజర్ స్టాల్ సందర్శించి వర్మి కంపోస్ట్, చిలేటెడ్ జింక్ తదితర సేంద్రీయ ఎరువులను రైతులకు పంపిణి చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ వినియోగం పెంచాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రైతులను కోరారు. వ్యవసాయ రంగంలో సాధక బాధలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అనుసరించిన రైతు అనుకూల విధానాలను ఆమె రైతులకు వివరించారు. కోవూరు నియోజకవర్గం ఆదర్శ వ్యవసాయానికి పెట్టింది పేరని ఇక్కడి రైతులు గతంలో ఎన్నో సార్లు ఉత్తమ రైతు అవార్డులుగా గెలుచుకున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రైతులకు సూచించారు. కోవూరు నియోజకవర్గంలో యూరియా కొరత లేదని చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డులు ఇస్తున్నామన్నారు. కౌలు రైతులు, డికెటి భూములలో సాగు చేసే రైతులకు సైతం యూరియా అందిస్తున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 20 ఏళ్లుగా 20 ఏళ్లుగా పూడిక తీయని సాగునీటి కాలువలలో సిల్ట్ క్లియరెన్స్ చేసి అన్నదాతలకు అండగా నిలిచానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. గత రబీ సీజన్లో రైతుల నుంచి గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేసి హమాలీ కూలీలలతో సహా 24 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలలో వేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ సీజన్లో నెల్లూరు జిల్లాలో వరి పంట ముందుగానే కోతకొచ్చే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చి రెండో పంట ధాన్య సేకరణకు కృషి చేస్తానన్నారు. 20 ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో సిల్ట్ క్లియరెన్స్ చేసి అన్నదాతలకు ఆదుకున్నానన్న తృప్తి తనకు మిగిలిందన్నారు. వరి పొలాల పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ బురద కయ్యల్లో దిగి రైతులతో కలిసి నాట్లు వేసి తాను రైతు బిడ్డనని చాటి చెప్పారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయ అధికారి అనిత, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ మన్నేపల్లి మస్తానయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, చేనేత సంఘ రాష్ట్ర నాయకులు కె వి శేషయ్య లతో పాటు టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్ల ముఠాను అరెస్ట్ చేసిన తిరుపతి జిల్లా పోలీసులు

### - 8 మంది ముద్దాయిల అరెస్ట్...8 ఫోన్లు స్వాధీనం



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లాలో డిజిటల్ అరెస్టు ముసుగులో కోట్ల రూపాయలు దోచుకుంటున్న సైబర్ మోసగాళ్ల గుట్టు రట్టు చేసి ఎనిమిది మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్ పత్రికాముఖంగా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ముద్దాయిల వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు,ఇద్దరు ముద్దాయిల జాయింట్ బ్యాంక్ అకౌంట్లో ఉన్న బాధితుడి 2.5 లక్షల నగదును ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైన ముద్దాయిలలో అనంతపూరు జిల్లాకు చెందిన దన్డే క్రాంతి కుమార్, నిమ్మల పవన్ కుమార్, హైదరాబాద్‌కు చెందిన మానే కోటి బాబు, రాజమండ్రి ప్రాంతానికి చెందిన పరపాల శ్రీనివాస్, బళ్లారి జిల్లాకు చెందిన మరకట్టు చంద్రశేఖర్ రెడ్డి, కొడేలా శివశంకర్, నగారిధన్ ప్రశాంత్ రెడ్డి మరియు హైదరాబాద్‌కు చెందిన గుండవేని గౌతమ్ ఉన్నారు అని తెలిపారు. ఈ కేసులో తిరుపతి నగరానికి చెందిన 65 ఏళ్ల సీనియర్ సిటిజన్‌ను లక్ష్యంగా చేసుకుని, తెలియని వ్యక్తులు వాట్సాప్ కాల్ చేసి ముంబై సిబిఐ అధికారులుగా పరిచయం చేసుకుని, రూ.583 కోట్ల మనీ లాండరింగ్ కేసులో అతని పేరు ఉందని చెప్పి భయపెట్టారు. వాట్సాప్ వీడియో కాల్ ద్వారా విచారణ చేస్తా మని నమ్మబలికి, అతని బ్యాంక్ అకౌంట్ నుంచి వివిధ ఖాతాలకు డబ్బు పంపాలని ఒత్తిడి చేసి మోసం చేశారు. ఈ విధంగా బాధితుడి నుంచి మొత్తం రూ.80 లక్షలను వివిధ రాష్ట్రాల్లోని మ్యూల్ ఖాతాల్లో జమ చేయించుకున్నారు. బాధితుడు మోసగాళ్లు స్పందించకపోవడంతో, సైబర్ నేరం జరిగినట్లు గ్రహించి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు. తిరుపతి ఎస్ డి పి ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టగా, బాధితుడి ఖాతా నుంచి ముందుగా రెండు మ్యూల్ అకౌంట్లకు, అక్కడి నుంచి 14 రాష్ట్రాలలోని ఇతర ఖాతాలకు, చివరికి గేమింగ్ యాప్ వినియోగదారుల ఖాతాలకు నిధులు చేరినట్లు బయటపడింది. విచారణలో ప్రధాన నిందితుడు కోటి బాబుకు టెలిగ్రామ్ ద్వారా హర్యానాలోని డానియల్, చైనాకు చెందిన టీనా ఇంకా డి పేర్లతో ఉన్న విదేశీ నెట్వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. కోటిబాబు జనవరి 2024లో కంబోడియాకు వెళ్లి 24 రోజుల పాటు అక్కడ సైబర్ మోసగాళ్ల నెట్వర్క్‌తో కలిసి పనిచేసి తిరిగి వచ్చి శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, శివశంకర్, ప్రశాంత్ రెడ్డి, గౌతమ్‌లాంటి వ్యక్తుల ద్వారా భారీ సంఖ్యలో మ్యూల్ ఖాతాలను సేకరించేవాడని నిర్ధారించి. ఆ అకౌంట్ల వివరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సాక్ష్యాలు అన్నీ లిగ్రామ్ ద్వారా విదేశాలకు పంపిస్తూ, ప్రతి లావాదేవీపై కమిషన్ పొందేవారని విచారణలో తేలిందని అన్నారు. అదేవిధంగా, క్రాంతి కుమార్ మరియు పవన్ కుమార్‌లు డి కే కే పాలెం డిస్ట్రిబ్యూటర్ పేరుతో తప్పుడు పత్రాలతో జాయింట్ కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి, ఆ ఖాతాలోకి ఈ కేసుకు సంబంధించిన రూ.30 లక్షలు జమై, ఆ తరువాత మొత్తం విదేశీ సైబర్ నెట్వర్క్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ఖాతా మరో కొన్ని కేసుల్లో కూడా వినియోగించబడినట్లు బయటపడడంతో, వాటిపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. అదనంగా ఈ అకౌంట్ తెరవడంలో సంబంధిత బ్యాంక్ ఉద్యోగుల ప్రమేయం ఉందా అనేది కూడా విచారిస్తున్నారు. ఈ కేసులో కీలక నిందితుడు మోహమూద్ యూసఫ్‌గూడ, హైదరాబాద్ అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు ప్రయత్నిస్తున్నాయి అని తెలిపారు. నీ అకౌంట్‌లో డబ్బు ట్రాన్స్ఫర్ చేస్తే కమిషన్ ఇస్తాం కేవైసీ పంపు మంతలి ఆదాయం వస్తుంది కొత్త కరెంట్ అకౌంట్ ఓపెన్ చేస్తే జీతం వస్తుంది వంటి ప్రలోభాలు పూర్తిగా సైబర్ నేరగాళ్ల పద్ధతులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ లావాదేవీల్లో మీ బ్యాంక్ అకౌంట్‌ను వినియోగించడానికి ఇవ్వడం, సైబర్ నేరానికి సహకరించినట్టే అవుతుందని, అకౌంట్ బ్లాక్ అవ్వడమే కాకుండా ఐపిసి మరియు ఐటి చట్టాల కింద కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల దేశవ్యా ప్తంగా డిజిటల్ అరెస్టు మోసాలు విస్తరించాయి కాబట్టి, తెలియని నంబర్ల నుంచి వీడియో కాల్స్ వచ్చినప్పుడు స్పందించవద్దని, ఏ ప్రభుత్వ దర్యాప్తు సంస్థ వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయదని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి గమనించిన సందర్భంలో వెంటనే సైబర్ టోల్ ఫ్రీ 1930, ఎమర్జెన్సీ నెంబర్ 112 లేదా తిరుపతి పోలీస్ వాట్సాప్ 80999 99977 ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్పీ తిరుపతి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన తిరుపతి ఎస్డిపిఓ భక్తవచలం, ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ సీఐ వినోద్ కుమార్, ఈస్ట్ ఎస్ఐ హేమాద్రి మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం : గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్





**గూడూరు, (రాజధాని వార్తలు):** రైతుల శ్రేయస్సు కూటమి ప్రభుత్వ లక్ష్యమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అన్నదాత సుఖీభవ కిసాన్ 2వ విడత కార్యక్రమంలో భాగంగా వనజా కృష్ణ కల్యాణ మండపం నందు రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 22 వేల 217 కుటుంబాలకు 14 కోట్ల 80 లక్షల 19 వేల రూపాయలు అందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోటి అమలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని, మొదటి విడతలో భాగంగా 7000 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేసామన్నారు. బుధవారం రెండో విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుతం 5000 వేలు, కేంద్ర ప్రభుత్వం 2000 వేలు రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గూడూరు మండలంలో 5188 మందికి గాను 3 కోట్ల 30 లక్షలు, చిల్లకూరు మండలంలో 4591 మందికి గాను 3 కోట్ల 9 లక్షలు, కోట మండలంలో 3745 మందికి గాను 2 కోట్ల 50 లక్షలు, వాకాడు మండలంలో 3795 మందికి గాను 2 కోట్ల 49 లక్షలు, చిట్టమూరు మండలంలో 4898 మందికి గాను 3 కోట్ల 34 లక్షలను పంపిణీ చేసామన్నారు. మొత్తం నియోజకవర్గం నందు 22217 కుటుంబాలకు గాను 14 కోట్ల 80 లక్షల 19 వేలు అందిస్తున్నాం అని అన్నారు. ఎన్నికల్లో హామీ ప్రకారం ఒక్కో పథకం అమలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామన్నారు. గత ప్రభుత్వంలాగా మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 38 లక్షల 25 వేల రూపాయల సబ్సిడీతో 226 వ్యవసాయ పని ముట్లను అందించిన విషయాన్ని రైతులకు గుర్తు చేశారు. 24 లక్షల 50 వేల రూపాయల సబ్సిడీతో 5 డ్రోన్ లను అందించామని, అదేవిధంగా నియోజకవర్గంలో 26, 762 ఎకరాల సాగుకు 3532 టన్నుల యూరియాను అందించి రైతులకు ఎలాంటి కొరత లేకుండా చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి కడుపు మంటతో రగిలిపోతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రూ.13500 ఇస్తే, మా కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు ఇస్తున్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు వాయిదాల్లో రూ.13,500 ఇవ్వగా, మేము రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇచ్చేశామని, తల్లికి వందనం పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో ఒక్క బిడ్డకే పరిమితం చేస్తే, మా కూటమి ప్రభుత్వంలో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం. ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందు తున్నారు. రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలు, రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి గుండాల లీలావతి, తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు జలీల్ భాషా, ఏఎంసీ డైరెక్టర్లు నెల్లటూరు చిరంజీవి, వేముల సునీల్, నాయకులు పట్టాభిరెడ్డి, ఆరికట్ల మస్తాన్ నాయుడు, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, తాసిల్దార్ ఆరవి ప్రసాద్, ఏడిఏ గోపి నాయక్ వ్యవసాయ అధికారులు, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు బచ్చు విద్యార్థులు ఎంపిక

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు స్థానిక పీఎం శ్రీ మున్సిపల్ హై స్కూల్ అయోధ్య రామపురంకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన తెలుపుతూ అండర్ 17 కేటగిరిలో కబడ్డీలో కే అభిరామ్ ఎంపిక కాగా, అండర్ 14 ఖోఖో బాలికల విభాగంలో జి.వర్షిణి, బాలుర విభాగంలో డి గౌతం కుమార్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను పిడి పి సుధారాణి లను ఎస్ఎంసి చైర్మన్ అక్కిన చక్రధర్, హెచ్ఎం సాయిరామ కృష్ణ, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠంలు అభినందించారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా టీంకు ప్రాతినిధ్యం




వహిస్తారని హెచ్ఎం తెలిపారు.

## బాలల హక్కులకు ఎవరు భంగం కలిగించకూడదు : అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

**కాకినాడ, (రాజధాని వార్తలు):** నేటి బాలలే రేపటి పౌరులని, వారి హక్కులకు ఎవరు భంగం కలిగించకూడదని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, పాఠశాల విద్యార్థులతో కాకినాడ కలెక్టరేట్ నుంచి బాలాజీ చెరువు సెంటరు వరకు ప్రపంచ బాలల లైంగిక వేధింపుల వ్యతిరేక దినోత్సవం ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలతో భిక్షాటన చేయిస్తే ఉపేక్షించేది లేదని, బాలల సంరక్షణ ధ్యేయంగా స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అన్ని శాఖలు సమన్వ యంతో చట్టాలు అమలు చేయాలని ఫోక్సో చట్టం క్షేత్రస్థాయి అమలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బాలల ఉన్నత భవితకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. బాలలపై దాడి చేస్తే చైల్డ్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం అందిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. డీఎంహెచ్ఓ నరసింహా నాయక్ మాట్లాడుతూ ఇంట్లోనూ, పాఠశాలలో, బహిరంగ ప్రదేశాల్లోనూ, ఆన్లైన్లోనూ,




పిల్లలపై జరుగుతున్న హింస అరికట్టడానికి సమాజంలో ప్రతి ఒక్కరూ పాత్ర వహించాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని, పిల్లల్ని పెంచే స్తోమత లేని తల్లిదండ్రుల పిల్లలను, అనాధ పిల్లలను, నిరాదరణ గురైన పిల్లలను చూసుకునేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో శిశుగృహ నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారివి వెంకట్రావు, చైల్డ్ లైన్ సిబ్బంది, సిడిపిఓలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్స్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఆర్ఎస్ఎస్టీఎఫ్ వాహన తనిఖీల్లో 12 ఎర్రచందనం దుంగలు లభ్యం

## - ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు...కారు స్వాధీనం





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట సమీపంలోని బోధనం టోల్ ప్లాజా వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. రవాణాకు ఉప యోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐలు సి. వినోద్ కుమార్, కేఎస్కే. లింగాధర్ టీమ్‌లు మంగళవారం నాయుడుపేట చేరుకుని, గూడూరు, రాపూరు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారు జామున కడివేడు ఫారెస్ట్ బీటు పరిధిలోని బోధనం టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనఖీ చేశారు. ఒక వాహనం పోలీసులను చూసి కొద్ది దూరంలోనే ఆపి, అందులోనుంచి ఇద్దరు వ్యక్తులు కారు దిగి పారిపోవడాన్ని టాస్క్‌ఫోర్సు సిబ్బంది గమనించారు. వెంటనే వారిని వెంబడించి పట్టుకుని కారులో తనిఖీ చేశారు. కారులో 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమళనాడులోని వేలూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారిని డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసీఎఫ్ జె.శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మధుర క్యాటరింగ్ సహకారంతో అయ్యప్ప, శివ, గోవింద, భవాని స్వాములకు భిక్ష

**పొదలకూరు, (రాజధాని వార్తలు):** స్వామి శరణం స్వామి శరణం ఓం శ్రీ స్వామియే శరణమయప్ప పొదలకూరు పట్టణం శ్రీ వినాయక మరియు కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 21వ తేది శుక్రవారం మధ్యాహ్నం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మధుర క్యాటరింగ్ వారి సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, గోవింద స్వాములు, భవాని స్వాములు పాల్గొని స్వామివారి బిక్ష స్వీకరించాలని మధుర క్యాటరింగ్ వారు కోరారు. మధుర క్యాటరింగ్ వారికి ఆ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీసులు ఎల్లప్పుడు ఉండి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, కలిగించాలని అయ్యప్ప సేవా సమితి వారు కోరారు.

# కరప మండలంలో రైతుల ఖాతాల్లో రూ.5.54 కోట్లు జమ

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలంలో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఆర్ధిక సహాయంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల రెండో విడత నిధులను బుధవారం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 చొప్పున డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో నగదు జమ చేసింది. ఈ పథకాల ద్వారా మొత్తం రూ. 5.54 కోట్లు కరప మండలంలోని 8,156 మంది రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని ఆమె తెలిపారు. ఇందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.4.08 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.1.47 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధుల విడుదల కార్యక్రమాన్ని



మండలంలోని అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని రైతులు పెద్ద సంఖ్యలో వీక్షిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# రైతులను ఆదుకునేది కూటమి ప్రభుత్వమే

## - అన్నదాత సుఖీభవ లాంచింగ్‌లో మంత్రి నారాయణ





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి మరియు జిల్లా మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. “అన్నదాత సుఖీభవ” కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్ధిక సహాయం చెక్కు పంపిణీ కార్యక్రమం సామర్లకోట సూర్య ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి నారాయణ మాట్లా డుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించడంతో రైతులు తీవ్రంగా నష్టపో యారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల నుండి ధాన్యం కొను గోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో భాగంగా 2వ విడత నిధులు రైతు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం రైతులకు రూ. 99.88 కోట్ల చెక్కును అందచేశారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం నియోజక వర్గానికి సంభందించి పిఎం కిసాన్ పథకం 1279 మంది రైతులకు గానూ రూ. 2.56 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం క్రింద 14,921 మంది రైతులకు గానూ 7.46 కోట్లు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, కూటమి నాయకులు పాలకుర్తి శ్రీనుబాబు, బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అందుగుల మణికుమారి, పైన్ని శ్రీనివాసరావు, అడబాల కుమారస్వామి, సరోజ వాసు, నూనే రామారావు, విత్తనాల వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan